RNI NO.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in




సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 228 | పేజీలు : 08 | శుక్రవారం | 28-08-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.



## ఎథిక్స్ కమిటీ నోటీసులు..

- పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు.. బీఆర్ఎస్ ఫైర్
- కడియం శ్రీహరిపై వ్యాఖ్యల నేపథ్యంలో కౌశిక్ రెడ్డికి నోటీసులు
- కౌశిక్ రెడ్డిని రాజకీయంగా బలి చేసేందుకు కుట్ర జరుగుతోందన్న వేముల ప్రశాంత్ రెడ్డి
- సీఎం, కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రావా? అని ప్రశ్న

2

హైదరాబాద్ పల్స్,డెస్క్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ శాసనసభ ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వచ్చిన ఫిర్యాదును విచారించేందుకు ఈ నెల 29న ఉదయం 11 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్-1లో ఎథిక్స్ కమిటీ సమావేశం కానుంది. అయితే, ఈ నోటీసులపై బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఎథిక్స్ కమిటీ పేరుతో రేవంత్

## నేపాల్ వరదల్లో



# 288 మంది భారతీయులు గల్లంతు

- నేపాల్ వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతు : విదేశాంగ శాఖ
- నేపాల్ వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు తెలిపిన విదేశాంగ శాఖ
- టిబెట్‌లోని మరో 200 మంది భారతీయులు భారత్ సాయం కోరినట్లు వెల్లడి
- 332కు చేరిన మృతుల సంఖ్య

హైదరాబాద్ పల్స్,డెస్క్

నేపాల్‌లో సంభవించిన భయానక వరదల ప్రభావం తీవ్రంగా కొనసాగుతోంది. ఈ విపత్తులో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) గురువారం వెల్లడించింది. వీరిలో జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు పర్యాటక బృందాలకు చెందిన వారు కూడా ఉన్నారని తెలిపింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ వివరాలను వెల్లడించారు. గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు.'288 మంది భారతీయులతో ప్రస్తుతం సంబంధాలు లేవు. వీరిలో కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారితో పాటు పలు ప్రాంతాల్లో పనిచేస్తున్నవారు ఉన్నారు. 73 మంది భారతీయులు త్రిశూలి-1 జలవిద్యుత్ ప్రాజెక్టులో చేస్తున్నారు. తమిళనాడుకు చెందిన 37, 49 మందితో కూడిన రెండు బృందాలు, బంగాల్ చెందిన 32 మంది, కేరళకు చెందిన 33 మంది సహా పలువురి ఆచూకీ లేదు. వీరి ప్రస్తుత పరిస్థితిపై మరింత సమాచారం తెలుసుకునేందుకు కాఠ్‌మాండూలోని భారత రాయబార కార్యాలయం ప్రాజెక్టు అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. అలాగే టిబెట్‌లోని 200 మంది భారతీయులు సాయం కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితులను

## నకిలీ వైద్యులపై

సజ్జనార్ తీవ్ర హెచ్చరిక

# కఠిన నిఘా..

హైదరాబాద్ లో 12 మంది అరెస్ట్..



- నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం
- విద్యార్హతలు లేని కొందరు డాక్టర్లమంటూ చెలామణి అవుతున్నారన్న సజ్జనార్
- నకిలీ డాక్టర్ల బారిన పడొద్దని ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్ పల్స్,డెస్క్

వైద్యం పేరుతో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై హైదరాబాద్ నగర పోలీసులు ఉక్కుపాదం మోపారు. నగరంలో కనీస అర్హతలు లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తున్న నకిలీ వైద్యులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 12 మందిని గుర్తించి కఠిన చర్యలు తీసుకున్నామని పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడించారు.కనీస వైద్య విద్యార్హతలు, ఎలాంటి

## ఓటర్ల జాబితా సవరణ

ఫేక్ డాక్యుమెంట్లపై ఎన్నికల సంఘం గట్టి హెచ్చరిక

- ఓటర్ల జాబితా సవరణలో తప్పుడు పత్రాలిస్తే కఠిన చర్యలని హెచ్చరిక
- తెలంగాణ ఓటర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి హెచ్చరిక
- రాష్ట్రవ్యాప్తంగా 92 లక్షల మందికి పైగా ఓటర్లకు నోటీసులు జారీ
- తప్పుడు సమాచారమిస్తే జైలు శిక్ష తప్పదని స్పష్టం

## మహిళలపై ఎప్పుడూ

# ప్రెస్ మీట్ పెట్టను

కొండా సురేఖ ఎపిసోడ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

- మహిళల పట్ల తనకు అపారమైన గౌరవం ఉందన్న అనిరుధ్ రెడ్డి
- కొండా సురేఖ గురించి బహిరంగంగా మాట్లాడొద్దని సీఎం ఆదేశించారని వెల్లడి
- క్రమశిక్షణ కమిటీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న అనిరుధ్





## జగన్ హయాంలో సాగునీటి

# ప్రాజెక్టుల ధ్వంసం

- పోలవరం పనులను జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చెన్నాయుడు
- ఆ ప్రాజెక్టును గోదావరి జలాల్లో ముంచేశారని మండిపాటు
- గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభిస్తామని వెల్లడి

## క్రేన్‌పైకి ఎక్కి

# పనుల పరిశీలన

- క్రేన్‌పైకి ఎక్కి పనులను చూసిన సీఎం రేవంత్ రెడ్డి
- మీరాలం చెరువు అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించిన సీఎం రేవంత్
- సస్పెన్షన్ బ్రిడ్జి పనులను క్రేన్‌పై నుంచి పర్యవేక్షించిన ముఖ్యమంత్రి
- గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- వాటర్ స్పోర్ట్స్, ఐల్యాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచన



హైదరాబాద్ పల్స్,డెస్క్

హైదరాబాద్‌లోని మీరాలం చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సస్పెన్షన్ బ్రిడ్జి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. పనుల తీరును పరిశీలించేందుకు భారీ క్రేన్‌పైకి ఎక్కి మరీ

# కేటీఆర్‌కు రాఖీ కడతారా, లేదా?

2

- సోదరుడు కేటీఆర్‌పై మాజీ ఎంపీ కవిత తీవ్ర అసంతృప్తి
- రాఖీ పండుగకు కూడా అందుబాటులో ఉండకపోవడంపై ఆవేదన
- ఆడబిడ్డగా తన ఆత్మగౌరవం దెబ్బతిన్నదని భావోద్వేగ వ్యాఖ్య
- బీఆర్ఎస్‌లో అంతర్గత సంక్షోభం వల్లే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం లేదని విమర్శ
- హరీశ్ రావు బీజేపీ మద్దతుతో పార్టీని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపణ

హైదరాబాద్ పల్స్,డెస్క్

రాఖీ పండుగ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సోదరుడికి రాఖీ కట్టే అవకాశం మరోసారి దక్కకపోవడంపై ఆమె తీవ్ర ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆడబిడ్డగా తన ఆత్మగౌరవం దెబ్బతిన్నదని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా



# గబ్బిలంలా వేలాడారా?"

"నా బెడ్‌రూమ్‌లో గబ్బిలంలా వేలాడారా?".. బాబా రాందేవ్‌పై కంగనా ఫైర్

- తన గతంపై వదంతుల గురించి మాట్లాడొద్దన్న కంగనా
- రాందేవ్ వ్యాపార విస్తరణపై కంగనా విమర్శలు
- యోగా, ఆయుర్వేదం నుంచి వ్యాపారం వైపు వెళ్లారని ఆరోపణ
- జెన్-జీ వ్యాఖ్యలతో మొదలైన వివాదం
- రాందేవ్ ప్రశ్నలకు కంగనా ఇప్పుడు కౌంటర్



హైదరాబాద్ పల్స్,డెస్క్

బాబా రాందేవ్ చేసిన వ్యాఖ్యలపై నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ మరోసారి తీవ్రంగా స్పందించారు. తన చిన్ననాటి జీవితం, యవ్వనం, గతం గురించి రాందేవ్ మాట్లాడటంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి తెలుసుకోవడానికి ఆయన తన బెడ్‌రూమ్‌లో గబ్బిలంలా

## నకిలీ వైద్యులపై
# కఠిన నిఘా..

మొదటి పేజీ రువాయి

పరిజ్ఞానం లేని కొందరు వ్యక్తులు తాము డాక్టర్లమంటూ చెలామణి అవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు విచక్షణారహితంగా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, డయాబెటిస్ మందులను ఇస్తూ, ఇష్టారీతిన ఇంజక్షన్లు, సెలైన్లు ఎక్కిస్తున్నారని తెలిపారు. ఇటువంటి శాస్త్రీయత లేని వైద్యం వల్ల బాధితుల ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలు దెబ్బతిని ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా నకిలీ డాక్టర్ల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. క్లినిక్ లేదా ఆసుపత్రి రిసెప్షన్ వద్ద డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉందో లేదో కచ్చితంగా గమనించాలని తెలిపారు. అలాగే వైద్యుడి బోర్డుపై పేరు, చదివిన విద్యార్హతలతో పాటు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఒకవేళ వైద్యుడి అర్హతలపై కొద్దిగా అనుమానం వచ్చినా అధికారిక వెబ్‌సైట్ ద్వారా వివరాలు చెక్ చేసుకోవచ్చని, రికార్డుల్లో వివరాలు కనిపించకపోతే ఆ వైద్యుడిని నకిలీగా పరిగణించవచ్చని స్పష్టం చేశారు. తీసుకుంటున్న చికిత్సపై సందేహాలు ఉంటే వెంటనే అర్హత కలిగిన మరో డాక్టర్ వద్ద 'సెకండ్ ఒపీనియన్' తీసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఎవరైనా నకిలీ వైద్యులు చలామణి అవుతున్నట్లు తెలిస్తే వెంటనే 'డయల్ 112' కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని కోరారు. ప్రజల ప్రాణాలతో ఆడుకునే నకిలీ డాక్టర్లపై నిరంతరం తనిఖీలు, కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## క్రేన్‌పైకి ఎక్కి
# పనుల పరిశీలన

మొదటి పేజీ రువాయి

క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం గమనార్హం. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి, పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. చెరువులోకి ఎలాంటి పరిస్థితుల్లోనూ మురుగునీరు వచ్చి చేరకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మీరాలం నుంచి మూసీలోకి వరద నీరు సులభంగా వెళ్లేలా నాలాను విస్తరించాలని కూడా సూచించారు. చెరువులో ఉన్న ఐల్యాండ్‌ను అభివృద్ధి చేయాలని, వాటర్ స్పోర్ట్స్ నిర్వహించేందుకు వీలుగా డిజైన్ రూపొందించాలని తెలిపారు. మొత్తంమీద మీరాలం చెరువును ఒక ప్రధాన పర్యాటక ఆకర్షణ కేంద్రంగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఓటర్ల జాబితా
# సవరణ

మొదటి పేజీ రువాయి

తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎవరైనా తప్పుడు పత్రాలు సమర్పిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని, నకిలీ పత్రాలను సమర్పించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన ఆయన స్పష్టం చేశారు. ఓటర్లు సమర్పించే పత్రాలను, డిక్లరేషన్లను అధికారులు స్వతంత్రంగా ధ్రువీకరిస్తారని సీఈఓ కార్యాలయం వెల్లడించింది. ప్రభుత్వ అధికారికి తప్పుడు సమాచారం అందించడం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 217 ప్రకారం శిక్షార్హమని పేర్కొన్నారు. అదేవిధంగా, ఓటర్ల జాబితా సవరణలో తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 31 ప్రకారం జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 2 లక్షల మందికి పైగా ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. మొత్తం మీద 92.8 లక్షల మంది ఓటర్లకు నోటీసులు అందజేయనున్నారు. వీరిలో 60.5 లక్షల మంది ఓటర్ల డేటాలో వ్యత్యాసాలు ఉండగా, మరో 32.3 లక్షల మంది వివరాలు 2002 ఓటర్ల జాబితాతో సరిపోలడం లేదని అధికారులు గుర్తించారు. విచారణ సమయంలో ఓటర్లు గానీ, వారి కుటుంబ సభ్యులు గానీ తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలని అధికారులు సూచించారు. ఓటర్లు తమ వివరాల స్థితిని ఆన్‌లైన్‌లో మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి, ఎపిక్ నంబర్ నమోదు చేసి, ఓటీపీ ద్వారా స్వయంగా ధ్రువీకరించుకోవచ్చని వెల్లడించారు




మొదటి పేజీ రువాయి

## ఎథిక్స్ కమిటీ
# నోటీసులు..

రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... కౌశిక్ రెడ్డిని రాజకీయంగా బలిచేసేందుకే ఈ కుట్రలు పన్నుతోందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు దానం నాగేందర్, మందుల సామేల్, వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో మాట్లాడిన తీవ్రమైన పదజాలం, అసభ్య సైగల వీడియోలను ఈ సందర్భంగా వేముల ప్రదర్శించారు. సభలో సీఎం, అధికార పక్ష నాయకులు చేసిన బెదిరింపులు, వ్యాఖ్యలు ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రావా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా, కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని స్పీకర్ సిఫార్సు చేసిన సమయంలో అసలు ఎథిక్స్ కమిటీయే మనుగడలో లేదని, అలాంటప్పుడు ఆ అంశాన్ని కమిటీకి ఎలా రెఫర్ చేస్తారని వేముల నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధి పొంది ఇప్పుడు అదే పార్టీపై విమర్శలు చేస్తున్న కడియం శ్రీహరి వైఖరిని మాత్రమే కౌశిక్ రెడ్డి ఆక్షేపించారని, దీనిపై కక్షపూరితంగా వ్యవహరించడం కాంగ్రెస్ మార్క్ రాజకీయాలకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు.

## 288 మంది
# భారతీయులు గల్లంతు

మొదటి పేజీ రువాయి

ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కష్టకాలంలో భారత్ నేపాల్‌కు అండగా నిలుస్తోంది' అని జైస్వాల్ తెలిపారు . అయితే ఆ తర్వాత తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులను సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించారు. వీరిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

**హెల్ప్‌లైన్ నంబర్లు**

భారతీయుల సమాచారం కోసం నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కాఠ్‌మండూ రాయబార కార్యాలయానికి +977 985 131 6807, ం977 970 910 7500, +977 981 032 6117 నంబర్లలో వాట్సాప్ ద్వారా కూడా సంప్రదించవచ్చు. భారత్‌లో ఏర్పాటు చేసిన 24 గంటల ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ం91 11 2308 8718, ం91 11 2308 8719 నంబర్లలో సంప్రదించవచ్చు. వాట్సాప్ కాల్స్, సందేశాల కోసం ం91 9968291988 నంబర్‌ను వినియోగించవచ్చు.

**విదేశీయుల ఆచూకీపై ఆందోళన**

ఈ విపత్తులో భారతీయులతో పాటు పలువురు విదేశీయుల ఆచూకీ కూడా తెలియడం లేదు. ఆస్ట్రేలియాకు చెందిన కనీసం 34 మంది యాత్రికులు, ట్రెక్కర్లు గల్లంతైనట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ తెలిపారు. కాఠ్‌మండూలో ఉన్న 55 మంది మలేషియా పౌరులతోనూ సంబంధాలు తెగిపోయినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ వెల్లడించింది. న్యూజిలాండ్‌కు చెందిన ఐదుగురు కూడా ప్రభావిత ప్రాంతంలో ఉన్నట్లు భావిస్తున్నామని, వారి పరిస్థితిపై స్పష్టత లేదని ఆ దేశ అధికారులు తెలిపారు.

**332కు చేరిన మృతుల సంఖ్య**

నేపాల్?లో సంభవించిన ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. మెరుపు వరదల్లో మృతిచెందిన వారి సంఖ్య 332కు చేరింది. వేలాది మంది ఆచూకీ గల్లంతైంది. వరదల ధాటికి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక నివేదికల ప్రకారం 35 వంతెనలు, 45 సస్పెన్షన్ వంతెనలు, 40 కిలోమీటర్ల మేర రోడ్లు ధ్వంసమయ్యాయి. 9 జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఫలితంగా అనేక ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాజధాని కాఠ్‌మాండూను ఇతర ప్రాంతాలతో కలిపే నాగ్‌దుంగా-ముగ్లింగ్ జాతీయ రహదారి సహా 9 జిల్లాల్లోని కీలక రోడ్లపై రాకపోకలను నిలిపివేశారు.

# గబ్బిలంలా వేలాడారా?"

మొదటి పేజీ రువాయి

వేలాడారా? అని ప్రశ్నించారు. రాందేవ్ తన గురించి మాట్లాడే ముందు ఆయనకు ఏం తెలుసో చెప్పాలని కంగనా అన్నారు. తన యవ్వనాన్ని ఆయన చూశారా? ఏం చూశారు? అని ప్రశ్నించారు. కేవలం వదంతులు, గాసిప్ ఆధారంగా వ్యక్తిగత విషయాలపై మాట్లాడటం సరికాదని అన్నారు. రాందేవ్ యోగా, ఆయుర్వేదం నుంచి వ్యాపార సామ్రాజ్యం వైపు వెళ్లిపోయారని కంగనా విమర్శించారు. స్వదేశీ ఉద్యమం సమయంలో ప్రభుత్వం కూడా ఆయనకు ప్రోత్సాహం ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే ఇప్పుడు ఆయన పూర్తిగా వ్యాపారవేత్తగా మారారని వ్యాఖ్యానించారు. వ్యాపారం చేయడంలో తప్పులేదని, కానీ తాను కానిది అయినట్లు కనిపించకూడదని అన్నారు. జెన్-జీపై కంగనా చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మొదలైంది. యువతను ఉద్దేశించి ఆమె 'జనరేషన్ గట్టర్' అంటూ చేసిన వ్యాఖ్యలపై రాందేవ్ స్పందించారు. ఆమె అర్హతలు, చిన్ననాటి జీవితం, యవ్వనం, గతం గురించి ప్రశ్నించారు. దీంతో కంగనా ఇప్పుడు రాందేవ్‌పై ఎదురుదాడికి దిగారు.




## మహిళలపై ఎప్పుడూ
# ప్రెస్ మీట్ పెట్టను

మొదటి పేజీ రువాయి

తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్‌పై ఆ పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు మహిళల పట్ల అపారమైన గౌరవం ఉందని, మహిళలపై తాను ఎప్పుడూ ప్రెస్ మీట్ పెట్టనని ఆయన స్పష్టం చేశారు. సొంత తల్లి తిట్టినా సరే ఏమీ మాట్లాడకుండా సైలెంట్‌గా అక్కడి నుంచి వెళ్లిపోతానని, మహిళలు తిట్టారని భావించి వారిని తిరిగి విమర్శిస్తే సమాజంలోని మహిళలంతా మనపై రివర్స్ అయ్యే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళలు కన్నీళ్లు పెట్టుకుని వారి కంటి నుంచి ఒక్క చుక్క నీరు భూమిపై పడినా, ఆ కన్నీటి చుక్క సునామీగా మారి మనల్ని కొట్టుకుపోయేలా చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే వారిపై మీడియా ముందు మాట్లాడే ప్రసక్తే లేదని, ఒకవేళ తనను ఎవరైనా తిట్టినా వాటిని అక్షింతలుగానే స్వీకరిస్తానని తెలిపారు. ఇక కొండా సురేఖ వివాదంపై పార్టీ నాయకులు ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. ఈ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సుదీర్ఘంగా విచారణ జరుపుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఏఐసీసీ, పీసీసీ లేదా సీఎం రేవంత్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తామంతా పూర్తిస్థాయిలో కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. తప్పు ఎవరు చేశారనేది దేవుడు చూస్తున్నాడని, క్రమశిక్షణ కమిటీ ఇచ్చే తుది నివేదికను తాము శిరసావహిస్తామన్నారు. ఇదే సమయంలో తన నియోజకవర్గ అభివృద్ధికి రావాల్సిన నిధుల కోసం గట్టిగా పోరాడతానని, అవసరమైతే ప్రజల సంక్షేమం కోసం దీక్షలైనా చేస్తానని తెలిపారు.

## జగన్ హయాంలో సాగునీటి
# ప్రాజెక్టుల ధ్వంసం

మొదటి పేజీ రువాయి

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ పోలవరం పనులను నిర్లక్ష్యం చేయకుండా కొనసాగించి ఉంటే రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులు వచ్చినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని వ్యాఖ్యానించారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనీవా ప్రాజెక్టుపై 16 నెలల్లోనే రూ. 3,500 కోట్లు ఖర్చు చేసి కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగునీరు అందించామని అచ్చెన్నాయుడు తెలిపారు. గతంలో 74 శాతం మేర పూర్తయిన పోలవరం ప్రాజెక్ట్‌ను వైసీపీ ప్రభుత్వం రాగానే ఒక ఏడాది పాటు నిరంతరాయంగా పూర్తి చేసి ఉంటే ఇక్కట్లన్నీ తీరేవని, కానీ ఆ ప్రాజెక్టును గోదావరి వరదల్లో ముంచేసి నాశనం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం తిరిగి పోలవరాన్ని గాడిలో పెట్టిందని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్ట్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే, 1995లో వెలిగొండ ప్రాజెక్ట్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారని... ఇప్పుడు ప్రాజెక్ట్‌ను ఆయనే పూర్తి చేసి, జాతికి అంకితం చేయబోతున్నారని చెప్పారు. గతంలో తొండలు కూడా గుడ్లు పెట్టని రాతి నేలల్లో వెలిగొండను నిర్మించామని, పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు త్వరలోనే ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని తాకబోతున్నాయని వెల్లడించారు.

## కేటీఆర్‌కు రాఖీ
# కడతారా, లేదా?

మొదటి పేజీ రువాయి

రాఖీ పండుగ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సోదరుడికి రాఖీ కట్టే అవకాశం మరోసారి దక్కకపోవడంపై ఆమె తీవ్ర ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆడబిడ్డగా తన ఆత్మగౌరవం దెబ్బతిన్నదని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాఖీ పండుగ ప్రస్తావన రాగా కవిత భావోద్వేగానికి గురయ్యారు. "ఈసారి కేటీఆర్‌కు రాఖీ కడతారా?" అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆమె స్పందిస్తూ, "పోయినసారి అడిగితే ఆయన ఊర్లో లేకుండా పారిపోయారు. ఈసారి అడగకుండానే ఏకంగా విదేశాలకు వెళ్లిపోయారు. ఆడబిడ్డలమైన మాకు కూడా ఆత్మగౌరవం ఉంటుంది కదా? మా ఆత్మగౌరవం చాలా తీవ్రంగా దెబ్బతింది" అని ఆవేదనతో అన్నారు. రాఖీ అంటే రక్త సంబంధమని, దాన్ని రాజకీయాలతో ముడిపెట్టకూడదని ఆమె హితవు పలికారు. రాఖీ విషయంలో తన అసంతృప్తిని వెళ్లగక్కడంతోనే కవిత ఆగలేదు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు, బీజేపీ-ఆర్ఎస్ఎస్ మద్దతుతో బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇందుకోసం మెదక్‌లో రహస్య సమావేశాలు కూడా నిర్వహించారని అన్నారు. "నా సోదరుడు కేటీఆర్ చాలా అమాయకుడు, అందుకే నన్ను ఒక పథకం ప్రకారం పార్టీ నుంచి బయటకు పంపించారు" అని కవిత ఆరోపించారు. బీఆర్ఎస్‌లో ప్రస్తుతం తీవ్ర అంతర్గత సంక్షోభం నడుస్తోందని, అందుకే ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. పార్టీలో నెలకొన్న ఈ సంక్షోభం కారణంగానే ప్రజల పక్షాన నిలబడటంలో విఫలమవుతున్నారని అన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించి, తమలాంటి వారిని ఆశీర్వదించాలని కోరారు. .



# సమాజాభివృద్ధికి జర్నలిస్టులే కీలకం

## ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర కీలకం

**నారాయణఖేడ్, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27:** సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని కార్తికేయ రెస్టారెంట్‌లో నిర్వహించిన టీయూడబ్ల్యూజేహెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా ముఖ్య భూమిక పోషిస్తోందన్నారు. జర్నలిజాన్ని



ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పేర్కొంటారని, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో జర్నలిస్టులు కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు. ప్రస్తుతం జర్నలిస్టులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి టీయూడబ్ల్యూజేహెచ్-143 ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. నారాయణఖేడ్ ప్రాంతంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లుల సమస్యను ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీధర్ గౌడ్, పరుశు రామ్, రాము, నారాయణఖేడ్ అధ్యక్షుడు అమృత్, ఉపాధ్యక్షుడు పరమేష్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితర సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల ప్రేమానుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

### బంధాలను మరింత బలోపేతం చేసే రక్షాబంధన్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, తెలంగాణ బ్యూరో : రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్, అన్నాచెల్లెళ్ల పండుగ... పేర్లు వేరైనా ఈ పండుగలోని అంతరార్థం ఒక్కటే-ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, రక్షణతో కూడిన పవిత్రమైన తోబుట్టువుల బంధం. శ్రావణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా జరుపుకునే రాఖీ పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు... చిన్ననాటి జ్ఞాపకాలను, జీవితాంతం కొనసాగే అనుబంధాలను మరోసారి గుర్తుచేసే ఆత్మీయ వేడుక. తెలుగు పంచాంగం ప్రకారం శ్రావణ శుద్ధ పౌర్ణమి రోజున రాఖీ పౌర్ణమిని జరుపుకోవడం ఆనవాయితీ. ఈ ఏడాది ఆగస్టు 28, శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో రక్షాబంధన్ వేడుకలు జరుపుకోనున్నారు.

**పురాణాల్లో రాఖీ ప్రస్తావన :**

రాఖీ పండుగకు సంబంధించిన అనేక కథలు పురాణేతిహాసాల్లో కనిపిస్తాయి. మహాభారతంలో శ్రీకృష్ణుడి వేలికి గాయం అయినప్పుడు ద్రౌపది తన చీర కొంగును చింపి ఆయన వేలికి కట్టు కడుతుంది. ద్రౌపది చూపిన ఆప్యాయతకు ప్రతిగా శ్రీకృష్ణుడు ఆమెకు ఎల్లవేళలా అండగా ఉంటానని మాట ఇస్తాడు. అనంతరం ద్రౌపది అవమానానికి గురైన సమయంలో ఆమెను శ్రీకృష్ణుడు రక్షిస్తాడు. ఈ కథ ప్రేమ, నమ్మకం, రక్షణకు ప్రతీకగా చెప్పబడుతుంది.

పురాణ కథనం ప్రకారం దేవాసుర సంగ్రామంలో ఇంద్రుడు శక్తిని కోల్పోయిన సమయంలో ఆయన భార్య ఇంద్రాణి శ్రావణ పౌర్ణమి రోజున దేవతలను పూజించి ఇంద్రుడి చేతికి రక్ష కడుతుంది. అనంతరం ఇంద్రుడు యుద్ధంలో విజయం సాధిస్తాడని పురాణ కథనం చెబుతుంది. అలాగే బలిచక్రవర్తికి లక్ష్మీదేవి రక్షాబంధనం కట్టి మహావిష్ణువును తిరిగి వైకుంఠానికి తీసుకువెళ్లిన కథ కూడా రాఖీ పండుగ ప్రాశస్త్యంతో అనుసంధానించబడింది.

**రాఖీ అంటే కేవలం దారం కాదు... ఒక భరోసా:**

రాఖీని చేతికి కట్టే ఒక చిన్న దారంగా మాత్రమే చూడలేం. అందులో ఒక చెల్లెలి ప్రేమ ఉంటుంది. ఒక అన్న బాధ్యత ఉంటుంది. ఒక అక్క ఆప్యాయత, ఒక తమ్ముడి గౌరవం ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా నువ్వు ఎక్కడున్నా, ఏ పరిస్థితిలో ఉన్నా నేను నీకు తోడుగా ఉంటాను" అనే నమ్మకం ఉంటుంది. అక్కాచెల్లెళ్లు తమ సోదరుల క్షేమాన్ని కోరుతూ రాఖీ కడతారు. సోదరులు కూడా తమ సోదరీమణుల సుఖసంతోషాలను కోరుకుంటూ వారికి అండగా నిలుస్తామని భరోసా ఇస్తారు. రాఖీ కట్టిన అనంతరం అక్షింతలు వేసి, హారతి ఇచ్చి, మిఠాయి తినిపించడం సంప్రదాయం. సోదరులు



తమ అక్కాచెల్లెళ్లకు ప్రేమతో కానుకలు అందించడం ఆనవాయితీగా వస్తోంది.

చిన్ననాటి జ్ఞాపకాలే జీవితాంతం మధుర జ్ఞాపకాలు:

బాల్యంలో కలిసి ఆడుకున్న రోజులు,
చిన్న చిన్న విషయాలకు గొడవపడిన క్షణాలు,
ఒకరి వస్తువులను మరొకరు తీసుకున్న అల్లరి,
అమ్మ దగ్గర ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసిన రోజులు,
ఆ సమయంలో చిన్నవిగా అనిపించిన ఆ క్షణాలే పెద్దయ్యాక మనసును కదిలించే మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. కాలం మారుతుంది. చదువులు, ఉద్యోగాలు, పెళ్లిళ్లు, బాధ్యతలు అంటూ ఎవరి జీవితాల్లో వారు బిజీ అయిపోతారు. దూరాలు పెరుగుతాయి. కలుసుకునే సమయం తగ్గుతుంది. కానీ చిన్ననాటి **బంధం మాత్రం దూరం కాదు.**

అన్నకు చెల్లెలు ఎప్పటికీ చిన్న పాపే...
చెల్లెలికి అన్న ఎప్పటికీ తనకు అండగా నిలిచే వ్యక్తే. ఎన్ని సంవత్సరాలు గడిచినా, ఎన్ని బాధ్యతలు వచ్చినా "నా అన్న ఉన్నాడు... నా చెల్లెలు ఉంది" అనే భావన ఇచ్చే ధైర్యం ఎంతో ప్రత్యేకమైనది.

**ఆన్‌లైన్ యుగంలోనూ ఆత్మీయతే ముఖ్యం:**

ప్రస్తుతం సాంకేతికత అభివృద్ధి చెందడంతో దూరంగా ఉన్న తోబుట్టువులు వీడియో కాల్స్, ఆన్‌లైన్ గిఫ్ట్స్ ద్వారా రాఖీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నారు. ఇది సౌకర్యవంతమైన మార్గమే అయినా, ఏడాదికోసారి వచ్చే రాఖీ పండుగ రోజున తోబుట్టువులు ఒకచోట చేరి మనసారా మాట్లాడుకుని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవడంలో ఉన్న ఆనందం మాత్రం ప్రత్యేకమైనది.

కానుకల కంటే కొంత సమయం ఇవ్వడం, డబ్బు కంటే ఆత్మీయంగా పలకరించడం,
దూరంగా ఉంటే ఒక్కసారి ఫోన్ చేసి "నువ్వు నాకు చాలా విలువైనవాడివి, విలువైనదానివి" అని చెప్పడం-ఇవే బంధాలకు అసలైన కానుకలు.

బంధం అంటే రాఖీ కట్టే దారం కాదు... మనసును కట్టే అనుబంధం:

మనిషి జీవితంలో సంపదలు రావచ్చు... పోవచ్చు.
పదవులు రావచ్చు...
పోవచ్చు. కానీ నిజమైన బంధాలు మాత్రం జీవితాంతం మనతో ఉండే గొప్ప సంపద.
రాఖీ తెగిపోవచ్చు...
దారం పాతబడిపోవచ్చు...
కానీ మనసులతో అల్లుకున్న బంధం మాత్రం ఎప్పటికీ తెగిపోకూడదు.

అన్నదమ్ములు తమ అక్కాచెల్లెళ్లకు రక్షణగా నిలవడం మాత్రమే కాకుండా వారి అభివృద్ధి, గౌరవం, స్వాతంత్ర్యానికి అండగా ఉండాలి. సోదరీమణులు కూడా ప్రేమ, ఆప్యాయతలతో కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయాలి.

రాఖీ పౌర్ణమి కేవలం ఒక ఆచారం కాదు. ఇది కుటుంబ సభ్యులను దగ్గర చేసే ఒక అందమైన సందర్భం. మారుతున్న జీవనశైలిలో తగ్గిపోతున్న ఆత్మీయతను తిరిగి పెంచుకునే అవకాశం. తల్లిదండ్రులకు ఆనందాన్ని, తోబుట్టువులకు మధుర జ్ఞాపకాలను అందించే పండుగ.

ఈ రాఖీ పౌర్ణమి రోజున బంధాలను కాపాడుకుందాం... ఆప్యాయతలను పంచుకుందాం... చిన్ననాటి జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకుందాం. రాఖీ పండుగను ఒక రోజుకే పరిమితం చేయకుండా, జీవితాంతం ఒకరికొకరం తోడుగా నిలుద్దాం.

బంధాలు విలువైనవి... వాటిని కాపాడుకోవడం మన బాధ్యత.
రాఖీ ఒక దారం కాదు...
అది జీవితాంతం నిలిచే ప్రేమకు ప్రతీక.
ప్రతి ఇంటా ప్రేమ, ఆప్యాయత, ఆనందం వెల్లివిరియాలని... అన్నాచెల్లెళ్ల బంధాలు మరింత బలపడాలని కోరుకుందాం.
అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు!

**వ్యాసకర్త: వేల్పుల మహేందర్,**
**ఎంఎస్సి, ఎంఎ, ఎం.ఇడి**
**అధ్యాపకులు,**
**9912775834.**



# నేపాల్ వరదలు.. ఏపీ, తెలంగాణకు చెందిన 29 మంది గల్లంతు

నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల యాత్రికులను తీవ్ర కష్టాల్లోకి నెట్టాయి. ఈ విపత్తు కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మందితో సహా మొత్తం 29 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు గురువారం తెలిపారు. వీరిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు యాత్రికుల ఆచూకీ తెలియరాలేదని, మరో 34 మంది సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. కర్నూలు-ఆదోనికి చెందిన నలుగురు టిబెట్‌లో క్షేమంగా ఉండగా, తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు ఖాట్మండులో సురక్షితంగా ఉన్నట్లు రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీ) ద్వారా సంప్రదించి నిర్ధారించుకున్నారు. గల్లంతైన ఏడుగురిలో చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరుకు చెందిన వారున్నారు. వీరిలో ముగ్గురు ఈశా ఫౌండేషన్ నిర్వహించిన యాత్రలో పాల్గొన్నారని, వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని తెలిపారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బాధితుల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, ఖాట్మండు, చైనాలలోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. రోడ్డు, వాయు మార్గాల పునరుద్ధరణతో పాటు, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా యాత్రికులను తరలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యల కోసం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారుతెలంగాణకు చెందిన 22 మంది యాత్రికుల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. మొదట 23 మంది గల్లంతైనట్లు భావించినా, రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక యాత్రికుడు తన కుటుంబంతో మాట్లాడటంతో అతను సురక్షితంగా ఉన్నట్లు తేలింది. గల్లంతైన వారిలో ఆరుగురు తెలంగాణకు చెందినవారు కాగా, 17 మంది తెలంగాణ మూలాలున్న ఎన్నారైలు. వీరిలో చాలామంది నేపాల్-టిబెట్ సరిహద్దులోని రసువా, రసువాగఢి, గైరాంగ్ వంటి ప్రాంతాల్లో ఉన్నట్లు చివరిసారిగా తెలిసిందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీలోని తెలంగాణ భవన్, హైదరాబాద్‌లోని సచివాలయంలో హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు 80-100 కాల్స్ వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయాలతో సమన్వయం చేసుకుంటూ గల్లంతైన వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధితుల కుటుంబాలు, ట్రావెల్ ఆపరేటర్ల నుంచి వచ్చిన సమాచారాన్ని ధ్రువీకరించుకుంటూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

# పోలీసులకు రాఖీలు కట్టిన త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

### రక్షణ విధుల్లో పోలీసుల సేవలను అభినందించిన చిన్నారులు






**శేరిలింగంపల్లి, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27:** రాఖీ పండుగను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చందానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి, మియాపూర్ ట్రాఫిక్ పోలీసులకు, ఆర్సీపురం పోలీస్ స్టేషన్ సిబ్బందికి విద్యార్థులు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. విద్యార్థులు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి, స్వీట్లు అందజేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలను వారు అభినందించారు. రాఖీ పండుగ విశిష్టత, అన్నాచెల్లెళ్ల అనుబంధం, పరస్పర ప్రేమాభిమానాలు, రక్షణ బాధ్యత వంటి అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పండుగల ద్వారా విద్యార్థుల్లో మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. పోలీసులతో కలిసి రాఖీ పండుగను జరుపుకోవడం విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడంతో పాటు, పోలీసుల సేవల పట్ల గౌరవభావాన్ని మరింత పెంచింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గజం శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన సర్పంచ్ బొడ్డు భాస్కర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం కుర్రారం గ్రామంలో గజం శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ బొడ్డు భాస్కర్ వారి కుటుంబానన్నీ పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం చేసిన సర్పంచ్ బొడ్డు భాస్కర్, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రావి కొండల్ రెడ్డి , పాల సొసైటీ చైర్మన్ పెట్టపర్తి రాజిరెడ్డి, కోపరేటివ్ మాజీ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, గజం చంద్రయ్య, గజం భాస్కర్, గజం జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి: భువనగిరి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భువనగిరి పట్టణంలోని 35వ వార్డులో బీఎల్ఓల ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, భువనగిరి డిప్యూటీ ఎమ్మార్వో కళ్యాణ్, టీపీసీసీ సభ్యులు తంగాళ్లపల్లి రవి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఓటరు తమ ఓటును సరిచూసుకోవాలని, ఎ.ఎస్.డి జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలు, నో మ్యాపింగ్, లాజికల్ డిస్క్రిపెన్సీ కింద ఉన్న ఓటర్లకు సంబంధించిన నోటీసులు బీఎల్ఓల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యంతరాలు, క్లెయిమ్ లు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరు నమోదు, సవరణలు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్, బీఎల్ఓలు, ఆర్పీలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోకల యాదగిరి మరియు వార్డు ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్వరావుపల్లి ప్రాజెక్టును పూర్తి చేసి ఆలేరు ప్రాంతానికి సాగు నీరు అందించాలి

### గతంలో ఆలేరు ప్రాంతంలో తీసిన కాలువల ద్వారా సాగు నీరు అందించాలి

### ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : సిపిఎం మండల కమిటీ సమావేశము ఆలేరు కార్యాలయంలో బుధవారం రోజున సూదగాని సత్య రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ... ఆలేరు ప్రాంతంలోని పటేల్ గూడెం, గుండ్లగూడెం, శివలాల్, కందిగడ్డ తండాలు తూర్పుగూడెం, గొలనుకొండ, షారాజీపేట గ్రామాలకు, సాగు నీరు అందించే లక్ష్యంతో దేవాదుల ప్రాజెక్టు లో భాగంగా కాలువలు తీసి అశ్వరావుపల్లి ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో అశ్వరావుపల్లి నుండి సాగునీరు అందించే లక్ష్యంతో కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి కాలువలు తీసినప్పటికీ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నీటితో నింపి ఈ కాలువల ద్వారా ఈ ప్రాంతానికి నీరు అందించాలని పాలకులు అనుకున్నప్పటికీ ప్రభుత్వాలు మారిన తర్వాత ఆ ప్రాజెక్టును నీరుగార్చారాని, దాని ద్వారా ఆలేరు ప్రాంతానికి సాగు తాగు నీటి సమస్య చాలా ఎక్కువైందని అన్నారు. వెంటనే ఈ ప్రాంతానికి అశ్వరావుపల్లి ప్రాజెక్టు నింపి ఈ కాల్వ ద్వారా అందించడమే కాకుండా గంధమల్ల రిజర్వాయర్ ను త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగం చిరకాల వాంఛ



అయిన సాగునీటి వసతిని కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే లక్ష్యంతో ఈనెల 29 30 31న చలో హైదరాబాద్ తెలుపుతూ భువనగిరి జిల్లా కేంద్రం నుండి రెండు రోజుల పాటు పాదయాత్ర నడుస్తుందని మూడవ రోజు ఇందిరాపార్క్ వద్ద యాదాద్రి జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ తో ధర్నా నడుస్తుందని ఈ ధర్నాకు జిల్లాలోని అన్ని ప్రాంతాల రైతులు మద్దతుగా వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా రైతాంగానికి పిలుపు ఇచ్చారు. దాదాపుగా 2 లక్షల కోట్లు బడ్జెట్ దాటినప్పటికీ నియోజకవర్గమైనటువంటి ఆలేరు ప్రాంతానికి దామాషా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించడం లేదని ఈ ప్రాంతం సాగు తాగునీటి వసతులు లేకపోవడం వలన ఎడారిగా మారిందని నీటి వసతి కాకుండా ఈ ప్రాంతం అభివృద్ధి కొరకు ఎలాంటి అవకాశాలు లేవని పరిశ్రమలు ఇతర సదుపాయాలు నిర్మాణం చేసే పరిస్థితి కూడా లేదని కాబట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే ఈ ప్రాంతానికి సాగు తాగు నీరందించే ప్రాజెక్టులను పూర్తి చేయాలని అన్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు ఈ ప్రాంతంలో అనేక ప్రాజెక్టులు ఉన్నప్పటికీ వాటిని పూర్తి చేయకపోవడం వలన ఈ ప్రాంతం వ్యవసాయక అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని యాదాద్రి జిల్లా అభివృద్ధి చెందాలంటే పెండింగ్లో ఉన్న అన్ని ప్రాజెక్టులు సాధన కోసం ఈ జిల్లా మంత్రి ఈ జిల్లా ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ప్రాజెక్టులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన రెండున్నర సంవత్సరాలు గడిచిపోయిందని రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకపోతే ప్రజల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని ఆయన సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల నాయకులు నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, మిట్ట శంకరయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# చాడ గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూరు మండలం చాడ గ్రామంలో చాడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థంగా నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు నూతన భవనం నిర్మించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చని



తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పాఠశాల భవనం నిర్మాణానికి సహకరించిన చాడా ఫౌండేషన్ సభ్యులను, స్వర్గీయ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తమ తల్లిదండ్రులకు, గ్రామానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆకాంక్షించారు. విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. స్వర్గీయ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన ఈ పాఠశాల భవనం చాడ గ్రామంలోని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటమే కాకుండా, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు.

# ఎమ్మెల్యేపై అభ్యంతరకర ప్రచారం..పోలీసులకు ఫిర్యాదు

### సోషల్ మీడియాలో పోస్టర్ ప్రచారంపై సమగ్ర విచారణకు కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, మహబూబాబాద్ జిల్లా:

ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు జాటోత్ రామచంద్రనాయక్‌పై సోషల్ మీడియాలో అభ్యంతరకర వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలతో కూడిన పోస్టర్‌ను ప్రచారం చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు దోమల లక్ష్మణ్, బోడ వీరాబాయి డోర్నకల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంబంధిత పోస్టర్‌తో పాటు అందుబాటులో ఉన్న డిజిటల్ ఆధారాలను పోలీసులకు అందజేసినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. అయితే కొంతకాలంగా ఆయనను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా, అవమానకరమైన వ్యాఖ్యలతో కూడిన పోస్టర్‌ను కొందరు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పోస్టర్‌లో ఎమ్మెల్యేను కించపరిచేలా, వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్ధారణ కాని ఆరోపణలు వాట్సాప్ గ్రూపులు, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాప్తి చెందడం వల్ల ప్రజల్లో అపోహలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల విధానాలు, పనితీరుపై విమర్శలు చేయడం సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలు,



అసభ్యకర వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం సరికాదని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. రాజకీయ విభేదాలను వ్యక్తిగత విమర్శలుగా మార్చకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

**డిజిటల్ ఆధారాలు సమర్పణ**

సదరు పోస్టర్‌ను ఎవరు రూపొందించారు, తొలిసారిగా ఏ సామాజిక మాధ్యమ ఖాతా నుంచి ప్రచారం ప్రారంభమైంది, అనంతరం ఎవరెవరు దానిని వివిధ సామాజిక మాధ్యమ వేదికల్లో పంచుకున్నారనే అంశాలను సాంకేతిక ఆధారాలతో గుర్తించాలని పోలీసులను కోరారు. పోస్టర్ ప్రతితో పాటు వాట్సాప్ గ్రూపుల్లో పంచుకున్న చిత్రాల ప్రతులు, ఇన్‌స్టాగ్రామ్ పోస్టుకు సంబంధించిన వివరాలు, సంబంధిత సామాజిక మాధ్యమ ఖాతాల సమాచారం, అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలను పోలీసులకు అందజేసినట్లు తెలిపారు. డిజిటల్ ఆధారాలను పరిశీలించి ప్రచారం వెనుక ఉన్న అసలు మూలాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, పోస్టర్ ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించి, విచారణలో చట్ట ఉల్లంఘన జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని దోమల లక్ష్మణ్, బోడ వీరాబాయి కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ రాజకుమారి హరిబాబు, వైస్ చైర్మన్ మాదా లావణ్య శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు సంధ్య, నవీన్, కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబా, శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్, అశోక్, హనుమా, ఏపూరి రమణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసం శేఖర్, కాంగ్రెస్ నాయకులు పాషా, మైనార్టీ నాయకులు మున్నా తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బైరి విశ్వనాథం గౌడ్



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అనుముల వెంకట్ నర్సింహారెడ్డి గార్డెన్ లో సింధుజ- శ్రీకాంత్, వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ గౌడ్, అంకం రుషిందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె సోమిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజబోయిన కొండల్, అంకం రాజయ్య, రాస మల్ల కొండల్ , అంకం మోహన్, అంకం సంపత్, భరత్, తదితరులు పాల్గొన్నారు..

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వేషధారణలో సామల రేణుశ్రీ



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని శ్రీ సంతోషిమాత గురు స్థానం 44వ వార్షికోత్సవము సందర్భంగా ఆలేరులో జరిగిన సంస్కృతి కార్యక్రమంలో గురువారం శ్రీ చంద్రకళ నిలయం జనగామ శ్రీ పెరమాండ్ల సంతోష్ మాస్టర్ శిష్య బృంద్యం పేరిణి నృత్యం అత్యద్భుతంగా ప్రదర్శించడం జరిగింది. అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన సామల సురేష్ వాణి ల కుమార్తె చిరంజీవిని సామల రేణుశ్రీ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వేషధారణలో పేరిణి నృత్యంతో అందరినీ ఆకట్టుకుంది. అలరించింది ఈ సందర్భంగా కుమారి రేణుశ్రీ పేరిణి నృత్యానికి అకర్షితులైన పలువురు ప్రజా ప్రతినిధులు దేవాలయ యాజమాన్యం కమిటీ సభ్యులు భక్తులు పలువురు ప్రముఖులు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి రేణుశ్రీ అభినందించిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో చిరంజీవిని రేణుశ్రీ తల్లిదండ్రులు సామల సురేష్- వాణి, శ్రీమన్నారాయణ మరియు యెంగల్ దాస్ వెంకటేశం -స్రవంతి, ఉదయ్ కుమార్, యాదగిరి, రమ్య, శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల మహిళా కార్మికులకు ఉచితంగా చీరల పంపిణీ



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రక్షాబంధన్ సందర్భంగా గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్ మరియు మధ్యాహ్న భోజన మహిళా కార్మికులకు సుమారుగా 55 వేల రూపాయల విలువ చేసే చీరలను మండల విద్యాధికారి (ఎంఈఓ) చందా రమేష్ ఉచితంగా పంపిణీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా అనేక వ్యయప్రయాసలకు గురైనప్పటికీ మండలంలో ఏ సమస్య రాకుండ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేసినందుకు కృతజ్ఞతగా ఈ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ చందా రమేష్ తెలిపారు. అదే విధంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మరుగుదొడ్లు తదితర వసతులు శుభ్రంగా ఉండేలా కృషి చేసి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేసిన స్కావెంజర్ లకు ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు కూడా నాణ్యమయిన మధ్యాహ్న భోజనం అందించాలని, పాఠశాలల పరిశుభ్రత కు సహకరించాలని స్కావెంజర్స్ మరియు మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్, టి.రాజు మరియు బాలరాజు, సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపురంలో ఓటర్ సమగ్ర సవరణ సమావేశం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో మల్లాపురం జిపిఓ రమేష్ ఆధ్వర్యంలో ఓటరు జాబితా భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటరు జాబితాలో చేర్చి అనర్హులను జాబితాలో లేకుండా చేసేందుకు స్పెషల్ ఇంటెన్షన్ రివిజన్ లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ ఒగ్గు సిద్ధమ్మ, జీడిమడ్ల మంజుల, పల్లెపాటి అరుణ, వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, సిపిఐ నాయకులు గోపి సాయిలు, బీసీ సంఘం నాయకులు కర్రె మధుపండు, వడ్లకొండ నర్సింహులు, పల్లెపాటి రాజు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భువనగిరి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ ఉదయ్, శారద దంపతుల కుమార్తె వివాహ వేడుక గురువారం రోజు ఘనంగా జరిగింది. ఈ వేడుకలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, టీపీసీసీ సభ్యులు తంగాళ్లపల్లి రవి కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఓల్డ్ బోయిన్పల్లి వార్డ్ ఆఫీసులో సర్ పై సమీక్షా

**ఓటర్ల గల్లంతు, వేతనాలపై అధికారులతో సమావేశం**



**ఆగష్టు 27, ఓల్డ్ బోయినపల్లి (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):**
ఓల్డ్ బోయిన్పల్లి 262 మరియు హస్మాత్ పేట్ 264 డివిజన్లోని నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) లో ఓటర్ల జాబితాలో ఓటర్ల గల్లంతుపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసి దాక్ నాయక్ తో మరియు వార్డు ఆఫీస్ సిబ్బంది మరియు బిఎల్ఓ మరియు కూకట్పల్లి కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్ ముదిరాజ్ నదీమ్, శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలకు దాదాపుగా రెండు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని ఎంతో కష్టపడి పని చేసిన ఓల్డ్ బోయిన్పల్లి మరియు హస్మాత్ పేట్ డివిజన్లలో ఇంటింటికి తిరిగి ఓటర్లకు సర్ పై అవగాహన కల్పించి నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ ప్రక్రియలో బిఎల్ఏలు, బిఎల్ఓ ల కృషిని ప్రభుత్వము గుర్తించకుండా, వేతనాలు ఇవ్వకుండా అదనపు భారాన్ని వేస్తున్నారు. బిఎల్ఓ పరిస్థితిని డీసీ దృష్టికి తీసుకెళ్లారు. ఇకపై ఈ సర్ ఓటర్ ప్రక్రియలు పనిచేయడం తమ వల్ల కాదని తేల్చి చెప్పేసారు. రెండు మూడు రోజుల తర్వాత ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు.

# ఓటరు సవరణపై ప్రజలకు అవగాహన కల్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ద్వారా జాబితాలో ఉన్న తప్పులు, పొరపాట్లను సరిచేసుకోవడంతో పాటు అర్హులైన కొత్త ఓటర్ల పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అదే విధంగా చిరునామా మారిన వారు, పేర్లు లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్న వారు, మరణించిన వారి పేర్లు



జాబితాలో ఉన్నట్లయితే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి అవసరమైన సవరణలు చేయించుకోవాలని కోరారు. గ్రామ సభల ద్వారా ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన ఓటర్ల వివరాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఎలాంటి తప్పులకు తావులేకుండా రూపొందించేందుకు ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలంటే ప్రతి అర్హుడికి ఓటు హక్కు ఉండటం, ప్రతి ఓటరు తన హక్కును వినియోగించుకోవడం ఎంతో ముఖ్యమని బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ వివరాలను పరిశీలించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ)లు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్, రామస్వామి తండాలో ఎస్ఐఆర్ గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్, రామస్వామి తండా గ్రామాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నిర్వహించిన గ్రామ సభల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలను ఆయన పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా అధికారులు గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేని వారు సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన దరఖాస్తులు



చేసుకోవాలని సూచించారు. మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు లేదా ఇతర కారణాలతో అనర్హులైన వారి పేర్లపై కూడా అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలన చేపట్టాలని తెలిపారు. గ్రామ సభల ద్వారా ఓటర్ల జాబితాలోని వివరాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే, ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా సవరణ ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, ప్రతి ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకునేలా ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం గ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి దూరం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు.

# దూది వెంకటాపురం గ్రామ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) లో భాగంగా గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, బూత్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎమ్మెల్యే పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, జాబితాలో ఉన్న పేర్లు, వివరాలను ప్రజలు పరిశీలించుకోవాలని సూచించారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.



ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన పౌరులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని, పేర్లు లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకునేందుకు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అలాగే అర్హత లేని లేదా మరణించిన వ్యక్తుల పేర్లు ఉంటే వాటిపై కూడా అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలన జరిపి జాబితాను పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి గ్రామంలో అర్హులైన ఓటర్లందరి పేర్లు జాబితాలో ఉండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని బీర్ల ఐలయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బూత్ స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సోదర ప్రేమను చాటే రాఖీ పౌర్ణమి

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, మహబూబాబాద్ జిల్లా:**
రాఖీ పౌర్ణమి సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకానికి ప్రతీకగా నిలుస్తుందని డోర్నకల్ పట్టణ యాదవ సంఘం నాయకుడు దేశబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణ ప్రజలతో పాటు యాదవ సోదర, సోదరీమణులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టడం కేవలం సంప్రదాయంగా కొనసాగుతున్న ఆచారం మాత్రమే కాదని, సోదర బంధంలోని ప్రేమానురాగాలను గుర్తుచేసే పవిత్రమైన వేడుక అని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచి జీవితాంతం వరకు సోదరులు ఒకరికొకరు అండగా నిలవడం, కష్టసుఖాలను పంచుకోవడం భారతీయ కుటుంబ వ్యవస్థలోని గొప్ప విలువలకు నిదర్శనమన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి ఆత్మీయతను పంచుకోవడం ద్వారా బంధాలు మరింత బలపడతాయని తెలిపారు. ఆధునిక జీవన విధానంలో ప్రతి ఒక్కరూ బిజీగా మారుతున్న తరుణంలో ఇలాంటి పండుగలు కుటుంబ అనుబంధాలను గుర్తుచేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయత, సోదరభావంతో మెలుగుతూ సమాజంలో ఐక్యతను పెంపొందించాలని దేశబోయిన శ్రీనివాస్ యాదవ్ కోరారు. ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య బంధం కలకాలం చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించారు.



# ప్రశ్నిస్తే కేసులా..? ఎన్ని కేసులైనా పెట్టుకోండి..తగ్గేదేలే!

**ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ఆపేది లేదు..**

**అవినీతి, అక్రమాలను ఆధారాలతో వెలుగులోకి తెస్తాం: లఖన్ వ్యాస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మహబూబాబాద్, ఆగస్టు 27:** ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున ప్రశ్నించే హక్కుతో పాటు ప్రశ్నించే ధైర్యం కూడా తమకు ఉందని మానుకోట జిల్లా కౌన్సిల్ సభ్యుడు, బీజేపీ డోర్నకల్ నాయకుడు లఖన్ వ్యాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు సంబంధించిన సమస్యలు, అవినీతి, అక్రమాలపై నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ప్రజల తరఫున ప్రశ్నించినందుకు కేసులు నమోదు చేసి భయపెట్టాలని చూస్తే తాము వెనక్కి తగ్గేది లేదన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్‌పై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు ప్రచారం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో లఖన్ వ్యాస్ స్పందించారు.సామాజిక మాధ్యమాల్లో చట్టవిరుద్ధమైన ప్రచారం జరిగితే పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అయితే అదే అంశాన్ని అడ్డుపెట్టుకుని ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను భయపెట్టే ప్రయత్నం చేయడం సరికాదని విమర్శించారు.ప్రజాస్వామ్యంలో అధికార పక్షాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత అని, ప్రజల



సమస్యలను వెలుగులోకి తీసుకురావడం నేరం కాదని అన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తినప్పుడు వాటికి సమాధానాలు ఇవ్వకుండా కేసులు, బెదిరింపులతో గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడైనా అవినీతి, అక్రమాలు లేదా ప్రజలకు అన్యాయం జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే వాటిని ఆధారాలతో వెలుగులోకి తీసుకొస్తామని లఖన్ వ్యాస్ తెలిపారు. అధికారంలో ఎవరున్నా ప్రజల కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని, అధికార ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.“ఎన్ని కేసులు పెట్టినా పెట్టుకోండి.. ఎంత ఇబ్బంది పెట్టినా భయపడేది లేదు. ప్రజల తరఫున ప్రశ్నించడం ఆపేది లేదు. అవినీతి, అక్రమాలను వెలుగులోకి తీసుకురావడంలో తగ్గేదే లేదు” అని లఖన్ వ్యాస్ ధీమా వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలపై ప్రశ్నించే ప్రతి గొంతుకకు బీజేపీ అండగా ఉంటుందని, డోర్నకల్ నియోజకవర్గంలో ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడం కాకుండా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వానికి సూచించారు.

# టీఆర్‌పీ అధికారంలోకి వస్తే విద్యా వ్యవస్థనే మార్చేస్తాం

**జెన్‌జీ యువత చేతుల్లోనే రేపటి రాజ్యాధికారం**

**ఉద్యోగాల కోసం పరుగులు కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి**

**విద్య, వైద్యానికి బడ్జెట్‌లో 40 శాతం కేటాయిస్తాం**

**భూమిలేని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమి**

**అధికారంలోకి వస్తే రాజకీయ నాయకులను ప్రజలకు జవాబుదారులుగా మారుస్తాం**

**“అందరూ వేరు.. మల్లన్న వేరు” - విద్యార్థుల ప్రశ్నలకు సూటి సమాధానాలు**

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భువనగిరి, జెన్‌జీ యువత



తలచుకుంటే దేశ రాజకీయాలనే మార్చగలదని, సోషల్ మీడియా ద్వారా ప్రపంచాన్ని ప్రభావితం చేసే శక్తి నేటి యువత చేతుల్లో ఉందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. భువనగిరి జిల్లా ఎస్ఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన “జెన్ జెడ్ యూత్ మీట్‌బిగ్రీట్” కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులతో దాదాపు గంటలపాటు ముచ్చటిస్తూ రాజకీయాలు, విద్యా వ్యవస్థ, సోషల్ మీడియా ప్రభావం, భవిష్యత్ తెలంగాణ, యువత పాత్ర వంటి అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు మల్లన్నకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు మొక్కలు నాటారు

**“ఇదే కళాశాల నన్ను తీర్చిదిద్దింది”**

కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మల్లన్న, తనకు ఈ కళాశాలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాను కూడా ఇదే కళాశాలలో చదువుకున్నానని, తనతో చదివిన స్నేహితులు, తన భార్య ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా తాను రాజకీయ నాయకుడిగా మారానని తెలిపారు.“నేను కూడా మీలాగే ఈ క్యాంపస్‌లో తిరిగాను. ఇదే క్లాస్‌రూమ్‌లు, ఇదే మైదానం, ఇదే వాతావరణం. ఈ కళాశాలే నాకు జీవితంలో పెద్ద పాఠాలు నేర్పింది” అని పేర్కొన్నారు.విద్యార్థి దశలో జరిగిన ర్యాగింగ్ సంఘటనలను గుర్తు చేసుకుంటూ, “సీనియర్లు నన్ను ఏమవుతావు అని అడిగితే నేను ఎమ్మెల్యే అవుతానని చెప్పేవాడిని. ఎమ్మెల్యే కావాల్సిన నేను ఎమ్మెల్సీ అయ్యాను” అని అన్నారు

**“ఇన్‌స్టాగ్రామ్ రాజకీయాలను శాసిస్తోంది”**

భవిష్యత్ రాజకీయాల్లో జెన్‌జీ పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న మల్లన్న, తమిళనాడులో సోషల్ మీడియా ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ రాజకీయ పరిణామాలను ఎలా ప్రభావితం చేసిందో వివరించారు.“నేడు సోషల్ మీడియా అంతటి శక్తిగా మారింది కాబట్టే దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఇన్‌స్టాగ్రామ్‌లో అర్ధరాత్రి వీడియోలు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజల వద్దకు చేరుకోవడానికి సోషల్ మీడియానే ప్రధాన వేదికగా మారింది” అని అన్నారు.విద్యార్థులందరూ సోషల్ మీడియాను కేవలం వినోదం కోసం కాకుండా తమ ఆలోచనలను వ్యక్తపరిచే సాధనంగా ఉపయోగించుకోవాలని సూచించారు.బీహార్‌లో ఓ చిన్నారి విద్యా వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించిన ఘటనను ప్రస్తావిస్తూ, “ఇప్పుడు జెన్ ఆల్ఫా పిల్లలు కూడా ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నారు. మార్పు యువత నుంచే మొదలవుతుంది” అని పేర్కొన్నారు.

“కాక్రోచ్ జనతా పార్టీ యువత శక్తికి నిదర్శనం”

దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన “కాక్రోచ్ జనతా పార్టీ” ఉదాహరణను ప్రస్తావించిన మల్లన్న, యువత అనుకుంటే ఏదైనా సాధ్యమని అది నిరూపించిందన్నారు.“వ్యవస్థలను ప్రశ్నించడానికి పెద్ద పెద్ద పార్టీలు అవసరం లేదు. ఆలోచన ఉంటే చాలు. యువత కలిస్తే చరిత్రను తిరగరాయగలదు” అని అన్నారు.

**“ఉద్యోగాలు అడిగేవాళ్లు కాదు.. ఉద్యోగాలు ఇచ్చేవాళ్లు కావాలి”**

ప్రస్తుతం యువత మొత్తం ఉద్యోగాల కోసం పోటీ పడుతోందని, కానీ భవిష్యత్‌లో ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని మల్లన్న పిలుపునిచ్చారు.”ప్రతి ఎన్నికల్లో ఉద్యోగాలు ఇస్తామని రాజకీయ పార్టీలు చెబుతాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఉద్యోగాల భర్తీని మరిచిపోతాయి. మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోవాలి” అని సూచించారు.అధికారాలు మారినా యువత సమస్యలు మారడం లేదని, విద్యార్థులు స్వయం ఉపాధి, ఆవిష్కరణలు, వ్యాపార రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

**“టీఆర్‌పీ అధికారంలోకి వస్తే విద్యా వ్యవస్థనే మార్చేస్తాం”**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని మల్లన్న ప్రకటించారు.

“ప్రతి విద్యార్థికి కులం, మతం, ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా నాణ్యమైన ఉచిత విద్య అందాలి. అదే మా కల. అదే మా లక్ష్యం” అని చెప్పారు.ప్రైవేట్ విద్యా వ్యవస్థ పెత్తనాన్ని తగ్గిస్తూ ప్రభుత్వ విద్యను అత్యున్నత స్థాయికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.



విద్యార్థుల ప్రశ్నలు – మల్లన్న సమాధానాలు

**“మీరు ముఖ్యమంత్రి అయితే ఏం చేస్తారు?”**

దీనికి సమాధానంగా మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు.”మేము అధికారంలోకి వస్తే మొదట రాజకీయ నాయకుల జుట్టు ప్రజల చేతుల్లో పెడతాం. ప్రజలకు ఓటు వెనక్కి తీసుకునే హక్కు (రైట్ టు రీకాల్) కల్పిస్తాం. ప్రజల ఓటుతో గెలిచిన నాయకుడు ప్రజలకు జవాబుదారిగా ఉండాలి” అని అన్నారు.సచివాలయం నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు అధికారులు ఎవరిని కలుస్తున్నారు, ఏ పనుల కోసం కలుస్తున్నారు అనే వివరాలు ప్రజలకు తెలిసేలా బయట డిజిటల్ స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు

“జవాబుదారీ పాలన తీసుకురావడమే మా లక్ష్యం” అని స్పష్టం చేశారు.

**“విద్య, వైద్యానికి బడ్జెట్‌లో 40 శాతం”**

రాష్ట్ర బడ్జెట్‌లో 40 శాతం నిధులను విద్య, వైద్య రంగాలకు కేటాయిస్తామని మల్లన్న ప్రకటించారు.”ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని హక్కుగా అమలు చేస్తాం” అని పేర్కొన్నారు.

“భూమిలేని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు”

ల్యాండ్ సీలింగ్ చట్టంలో సవరణలు చేసి భూమిలేని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని తెలిపారు. తెలంగాణలో పేదరిక నిర్మూలనకు భూ పంపిణీ కీలకం. భూమి ఉంటేనే ఆర్థిక స్వావలంబన వస్తుంది” అని చెప్పారు.

“తీన్మార్ మల్లన్న లాగా కావాలంటే?”

“ఎవరినీ గుడ్డిగా నమ్మొద్దు. ఏ విషయం అయినా వెరిఫై చేసుకోవాలి. ప్రతి అంశాన్ని రీసెర్చ్ చేయాలి. నేను కూడా ఏదీ గుడ్డిగా నమ్మను. అందరూ ఒకలా ఆలోచిస్తే నేను దానికి వ్యతిరేక కోణంలో ఆలోచిస్తాను. ఎందుకు ఇలా చేయకూడదు అని ప్రశ్నిస్తాను” అని చెప్పారు.భవిష్యత్‌లో క్వాంటం కంప్యూటింగ్ వంటి టెక్నాలజీలు ప్రపంచాన్ని పూర్తిగా మార్చేస్తాయని, సోషల్ మీడియా కూడా నేటిలా ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డారు.

**“అందరూ రాజకీయ నాయకులే... మిమ్మల్ని ఎందుకు నమ్మాలి?”**

“అందరూ వేరు... మల్లన్న వేరు. నా జీవిత ప్రయాణాన్ని తెలుసుకోండి. నేను అధికార పార్టీని వదిలి వచ్చాను. డబ్బుల కోసం కాదు, నా జాతుల కోసం, ప్రజల కోసం వచ్చాను. నాకు డబ్బులే కావాలంటే రాజకీయాల్లో వేరే మార్గాలు ఉన్నాయి.రేవంత్ రెడ్డి టేబుల్ మీద రెండు ఫైళ్ళు పెడితే నాకు 1000 కోట్ల కాంట్రాక్ట్ వస్తుందని, కానీ నేను ప్రజల పక్షాన నిలబడటానికే ఈ దారిని ఎంచుకున్నాను” అని అన్నారు.కేసీఆర్, రేవంత్ రెడ్డి, తన రాజకీయ ప్రయాణాల మధ్య ఉన్న తేడా ఇదే అని అన్నారు

**“మా పార్టీలో యువతే నాయకత్వం”**

టీఆర్‌పీలో యువత పాత్రపై అడిగిన ప్రశ్నకు మల్లన్న స్పందిస్తూ, “మా పార్టీలో యువతకు అత్యధిక ప్రాధాన్యం ఉంది. ప్రతి యువకుడికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. భవిష్యత్ నాయకత్వం యువత చేతుల్లోనే ఉండాలి” అని చెప్పారు.జెన్‌జీ యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

**“చావుకు భయపడకపోవడమే నా ధైర్యం”**

మీ ధైర్యానికి కారణం ఏమిటని అడిగిన ప్రశ్నకు మల్లన్న తనదైన శైలిలో సమాధానమిచ్చారు.“ఎప్పుడో ఒకప్పుడు చనిపోతాం. దానికి భయపడడం ఎందుకు? నేను మళ్లీ జన్మ ఉంటుందని నమ్మను. ఏదైనా చేయాలంటే ఈ జన్మలోనే చేయాలి. అదే నా ధైర్యం” అని పేర్కొన్నారు.

**“2029లో బీసీ రాజ్యం ఖాయం”**

ప్రజలు పార్టీలను చూసి కాకుండా నాయకులను చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మహిళలు రాజకీయంగా మరింత చైతన్యవంతం కావాలని సూచించారు.

“2029లో తెలంగాణలో తప్పకుండా బీసీ రాజ్యం వస్తుంది. ప్రజలకు నిజమైన రాజ్యాధికారం రావాలంటే చైతన్యవంతమైన యువత ముందుకు రావాలి” అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాఖీ బంధంతో విద్యార్థుల్లో వెల్లివిరిసిన సోదరభావం

**లిటిల్ మైండ్ పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మహబూబాబాద్, ఆగస్టు 27:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలోని లిటిల్ మైండ్ పాఠశాలలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గోగుల మల్సూర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు రాఖీలు కట్టుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పండుగ సందడి నెలకొంది. రాఖీలు కట్టుకోవడం ద్వారా విద్యార్థులు పరస్పరం ప్రేమ, ఆప్యాయత, గౌరవం, సోదరభావాన్ని చాటుకున్నారు. కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలవడం, ఆపదలో తోడుగా ఉండటం, ఆత్మీయతను పంచుకోవడమే రక్షాబంధన్ పండుగ ప్రధాన సందేశమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.రాఖీ పౌర్ణమి కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక మాత్రమే కాకుండా కుటుంబ బంధాలు, మానవ సంబంధాల విలువను గుర్తుచేసే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రేమ, పరస్పర గౌరవం, బాధ్యత, సహకారం వంటి విలువలను అలవర్చుకుంటే సమాజంలో సానుకూల సంబంధాలు మరింత బలపడతాయని తెలిపారు.విద్యార్థులు ఆనందోత్సాహాలతో రాఖీలు కట్టుకుని పండుగను జరుపుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రక్షాబంధన్‌లోని ఆత్మీయత, అనుబంధం, పరస్పర రక్షణ భావనను విద్యార్థులకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

# జేఎన్‌టీయూహెచ్ గౌతమి హాస్టల్‌లో అర్ధరాత్రి హల్‌చల్

**జూనియర్ విద్యార్థులపై దాడి ఆరోపణలు..**


**హాస్టల్ గది తలుపులు, అద్దాలు ధ్వంసం**



కూకట్‌పల్లి, ఆగస్టు 27 (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి): జేఎన్‌టీయూహెచ్ గౌతమి బాయ్స్ హాస్టల్‌లో గురువారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో సీనియర్ విద్యార్థులు హల్‌చల్ చేసిన ఘటన కలకలం రేపింది. మంజీరా బాయ్స్ హాస్టల్‌కు చెందిన కొంతమంది సీనియర్ విద్యార్థులు మద్యం సేవించి గౌతమి హాస్టల్‌లోని మూడో అంతస్తుకు వచ్చి, జూనియర్ విద్యార్థులను అసభ్య పదజాలంతో దూషిస్తూ బయటకు రావాలని బెదిరించినట్లు విద్యార్థులు ఆరోపించారు.భయాందోళనకు గురైన జూనియర్ విద్యార్థులు గదికి గడియ పెట్టుకుని బయటకు రాకపోవడంతో, సదరు విద్యార్థులు హాస్టల్ గది తలుపులు, అద్దాలను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, సీసీటీవీ దృశ్యాలు అందుబాటులో ఉన్నాయని, ఘటన సమయంలో విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది కూడా విషయాన్ని గమనించినట్లు విద్యార్థులు పేర్కొన్నారు.ఈ విషయమై గౌతమి హాస్టల్ విద్యార్థులు జేఎన్‌టీయూహెచ్ ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. విద్యార్థుల ఫిర్యాదుపై ప్రిన్సిపాల్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఘటనపై కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తామని, విశ్వవిద్యాలయ ఆస్తులను ధ్వంసం చేసిన వారితో పాటు ర్యాగింగ్ లేదా వేధింపులకు పాల్పడినట్లు తేలిన విద్యార్థులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.హాస్టళ్లలో విద్యార్థుల భద్రతకు భంగం కలిగించే ఘటనలను విశ్వవిద్యాలయ యాజమాన్యం తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. కార్యక్రమంలో రాజేష్, వర్షిత్, కోటేష్, సాయిరాం, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయినపల్లిలో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికుల కష్టాలు

**కావాల్సిన సదుపాయాలను కల్పించడంలేదని ఆవేదన**



ఆగస్టు 27, ఓల్డ్ బోయినపల్లి (హైదరాబాద్ పల్స్ ప్రతినిధి):

మల్కాజ్గిరి కార్పొరేషన్ పరిధిలోని సికింద్రాబాద్ సర్కిల్ 3 ఓల్డ్ బోయినపల్లి 262 డివిజన్ లో పనిచేసే జిహెచ్ఎంసి ఉద్యోగుల కష్టాలు అన్ని ఇన్ని కావు. ప్రతిరోజు బస్తిలలో, కాలనీలల్లో పెరుకపోయినా చెత్తను,రోడ్ల శుభ్రత, పారిశుధ్యం చేయటానికి కార్మికులకు చెత్త డబ్బాలు మరియు చీపురు కట్టలు మరియు చేతికి గ్లౌజులు కావలసిన సదుపాయాలు మున్సిపల్ కార్పొరేషన్ కల్పించడం లేదని రోజు ఎలా పని చేయాలని ఆవేదన వ్యక్తం చేసారు.దాదాపు ఆరు నెలల నుండి డివిజన్లో ఎలాంటి సదుపాయాలు లేవని కార్మికుల యొక్క సమస్యలపై మేకల హరినాథ్ తెలుసుకున్నారు. వెంటనే ఏఈ మరియు డిఇ సమస్యలను పరిష్కరించి నిధులు నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# గంధమల్ల ముంపు బాధిత రైతులకు 88.84 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ

**గంధమల్ల ముంపు బాధితులకు చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**





హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యంమని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐల్లయ్య అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గంధమల్ల ముంపు బాధితులకు పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు.గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న ముంపు బాధితులకు నష్టపరిహారం క్రింద 352 ఎకరాలకు 88.84 కోట్ల రూపాయల చెక్కులను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యత అని అన్నారు. గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న ముంపు బాధిత రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఎకరాకు రూ.24.50 లక్షల పరిహారాన్ని పెంచి నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరిహారం పెంపు జరిగిందని, భూములు కోల్పోతున్న ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం పూర్తిగా అందించిన తర్వాతే గంధమల్ల ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. రైతులు, నిర్వాసితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి హక్కులు, ప్రయోజనాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.గంధమల్ల ప్రాజెక్టును ఏడాది కాలంలో పూర్తి చేసే విధంగా పనులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి, అభివృద్ధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.గంధమల్ల రిజర్వాయర్ పరిధిలో సుమారు రూ.100 కోట్లతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంతో స్థానికంగా పర్యాటక కార్యకలాపాలు పెరిగి యువతకు, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఈ పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర అవకాశాల్లో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులు, నిర్వాసిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారికి సొంత నివాస సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.పునరావాసం, పరిహారం, ఉపాధి, గృహ వసతి వంటి అంశాల్లో నిర్వాసితులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.గంధమల్ల ప్రాజెక్టు అభివృద్ధి వల్ల ఒకవైపు రైతులకు సాగునీరు అందడంతో పాటు మరోవైపు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల వల్ల ఎవరూ నష్టపోకుండా, ముఖ్యంగా భూములు కోల్పోతున్న రైతులకు పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లడుతూ... గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రిజర్వాయర్ పనులు మొదలు పెట్టక ముందే భూములు ఇచ్చిన రైతులకు నష్ట పరిహారం క్రింద డబ్బులు ఇవ్వడం చాలా అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల, ఇరిగేషన్ యస్.ఈ రవీందర్, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, గంధమల్ల రిజర్వాయర్ ముంపు బాధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలి

**సర్పంచ్ దొంతు శారద రవి**



హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, నర్సింహులపేట:
ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకత కోసం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో తప్పులు, అభ్యంతరాలు ఉంటే సరిచేసుకోవాలని సర్పంచ్ దొంతు శారద రవి, ఆర్ఐ శ్రవణ్ కుమార్ సూచించారు.నర్సింహులపేట మండలం ముంగిమడుగు గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు సంబంధిత అధికారులను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, కార్యదర్శులు నివాస్ రెడ్డి, ఉమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాడిపల్లి నాగముని, బీఎల్‌వో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌వోల కృషి మరువలేనిది

**రసూల్‌పుర వార్డు సభలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, రసూల్‌పుర:
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల కృషి మరువలేనిదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహిస్తున్న వార్డు సభల్లో భాగంగా గురువారం రసూల్‌పుర గన్‌బజార్ కమ్యూనిటీ హాల్‌లో సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్ బూత్ స్థాయి అధికారులతో మాట్లాడారు. ప్రతి ఓటు విలువైనదని, ఇప్పటివరకు బీఎల్‌వోలు బాధ్యతగా విధులు నిర్వహించారని అభినందించారు. ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన వారికి, నోటీసులు అందుకున్న వారికి ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో సమాచారం అందేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు.బూత్ స్థాయి అధికారులకు రావాల్సిన బకాయిలను ఇప్పించేందుకు తాను బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పాల్ సింగ్, బీఎల్‌వో సూపర్‌వైజర్లు రామ్, చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్, కంటోన్మెంట్ నియోజకవర్గ సమన్వయకర్తలు సుబ్రహ్మణ్యం, సత్యారెడ్డి, బీఎల్‌ఏలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకర్ స్వీట్ హోమ్‌లో రాఖీ పండుగ సందడి

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :



రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని డోర్నకల్ పట్టణంలోని శంకర్ స్వీట్ హోమ్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ప్రొప్రైటర్ అభిషేక్ తెలిపారు... పండుగకు వచ్చే వినియోగదారుల కోసం వివిధ రకాల స్వీట్లను సిద్ధం చేసి అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు.అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించడం ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని దృష్టిలో ఉంచుకుని రాఖీ వేడుకలకు అవసరమైన స్వీట్లను ప్రత్యేకంగా తయారు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.గత రెండు దశాబ్దాలుగా స్వీట్ల తయారీ, విక్రయ రంగంలో కొనసాగుతున్న శంకర్ స్వీట్ హోమ్‌కు స్థానికంగా మంచి ఆదరణ ఉందని తెలిపారు. నాణ్యత, రుచి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా స్వీట్లను అందిస్తున్నామని చెప్పారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులకు పంచేందుకు అనువైన పలు రకాల స్వీట్లు అందుబాటులో ఉన్నాయని, పండుగ రోజున కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## ఓల్డ్ బోయిన్‌పల్లిలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ

**బ్రహ్మకుమారీస్, ముక్తల్ ఫౌండేషన్ గ్రీనరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్'**


హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, ఓల్డ్ బోయిన్‌పల్లి:మాదకద్రవ్యాల నిర్మూలన, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచే లక్ష్యంతో ఓల్డ్ బోయిన్‌పల్లిలో గురువారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. బ్రహ్మకుమారీస్ యోగ ధ్యాన కేంద్రం, ముక్తల్ ఫౌండేషన్ గ్రీనరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు.బ్రహ్మకుమారీస్ యోగ ధ్యాన కేంద్రం నుంచి హస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 200 మీటర్ల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శిస్తూ దేశభక్తిని చాటారు. భారతమాత వేషధారణ, త్రివర్ణ పతాకాలతో సాగిన ర్యాలీ హస్మత్‌పేట్ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న యువతను కాపాడుకోవడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవితాన్ని ఎంచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. 'డ్రగ్స్‌కు నో చెప్పండి.. జీవితానికి యెస్ చెప్పండి' అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. అనంతరం రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులకు రాఖీలు కట్టి, మిఠాయిలు అందించారు.కార్యక్రమంలో ముక్తల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలంధర్ గౌడ్, గ్రీన్‌వుడ్ పాఠశాల ప్రతినిధి రమేష్ రెడ్డి, ఎం.కే.ఆర్. పాఠశాలల ప్రతినిధి, శాంతికేతన్ గ్రూప్స్ ప్రతినిధులు, బ్రహ్మకుమారీస్ యోగ ధ్యాన కేంద్రం సభ్యులు, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, సంతోషి, దుర్గ, ఉమ, అనురాధ, రోజా, కొండమ్మ, దేవి, ఖర్బూన్, రాజకుమారి, హేమలత, అరుణ తదితరులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థల వివాదంలో నిలిచిన ఇందిరమ్మ ఇల్లు.. దళిత కుటుంబం ఆవేదన

**అప్పు చేసి నిర్మాణం ప్రారంభించిన కుటుంబం.. సమస్య పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి**

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, మహబూబాబాద్ జిల్లా:
ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటితో సొంతింటి కల నెరవేరుతుందని ఆశించిన ఓ దళిత కుటుంబానికి స్థల వివాదం కొత్త కష్టాలను తెచ్చిపెట్టింది. ఇల్లు మంజూరై నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ స్థలంపై వివాదం తలెత్తడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణానికి చెందిన దాసరి మూర్తి, ప్రియాంక దంపతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పేదరికంలోనూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే ఉద్దేశంతో అప్పు చేసి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు దంపతులు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం సుమారు రూ.2 లక్షలు అప్పుగా తీసుకుని ఇప్పటివరకు పనులకు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అయితే నిర్మాణం జరుగుతున్న స్థలం తమ కుటుంబానికి పూర్వీకుల నుంచి



సంక్రమించినదేనని వారు చెబుతున్నారు.అదే స్థలంపై సాంబమూర్తి అనే వ్యక్తి అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిర్మాణ పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని దంపతులు ఆరోపించారు. దీంతో ఇంటి నిర్మాణం నిలిచిపోయిందని తెలిపారు.ఇప్పటికే తీసుకున్న అప్పుకు వడ్డీలు పెరుగుతున్నాయని, నిర్మాణం పూర్తికాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు మరింత తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆశ్రయించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన పరిష్కారం లభించలేదని తెలిపారు.స్థలానికి సంబంధించిన వాస్తవ పరిస్థితులను పరిశీలించి, ఇరువర్గాల వాదనలు తెలుసుకుని న్యాయద్ధంగా సమస్యను పరిష్కరించాలని బాధిత కుటుంబం అధికారులను కోరుతోంది. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి ప్రయోజనం తమకు పూర్తిగా అందేలా అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.అధికారులు స్పందించి స్థల వివాదానికి పరిష్కారం చూపడంతో పాటు ఇంటి నిర్మాణానికి ఏర్పడిన అడ్డంకులను తొలగించాలని దాసరి మూర్తి, ప్రియాంక దంపతులు కోరారు. పేద కుటుంబం మరింత అప్పుల పాలుకాకుండా తమ సొంతింటి నిర్మాణాన్ని పూర్తి చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యం.. రహదారిపై విద్యార్థుల ధర్నా

**'మా టీచర్ మాకే కావాలి' అంటూ విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన**



హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, చర్ల:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కుర్నపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు రహదారిపై మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. 'మా టీచర్ మాకే కావాలి' అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.కుర్నపల్లి పాఠశాలలో సుమారు 120 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, ప్రస్తుతం ఐదుగురు ఉపాధ్యాయులు మాత్రమే బోధిస్తున్నారని తల్లిదండ్రులు తెలిపారు. గత రెండేళ్లుగా పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మరోవైపు సోషల్ ఉపాధ్యాయురాలిని డిప్యూటేషన్‌పై వేరే పాఠశాలకు పంపించారని తెలిపారు.ఉపాధ్యాయుల కొరతపై మండల విద్యాశాఖ అధికారికి పలుమార్లు విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులతో కలిసి రహదారిపై ధర్నాకు దిగినట్లు తెలిపారు.సమాచారం అందుకున్న పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ధర్నా ప్రాంతానికి చేరుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సోమవారం ఒక ఉపాధ్యాయురాలిని పాఠశాలలో నియమిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు, గ్రామస్తులు ధర్నాను విరమించారు.డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయురాలిని తక్షణమే కుర్నపల్లి పాఠశాలకు తిరిగి నియమించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరతపై మండల విద్యాశాఖ అధికారి వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ సత్యవతి, గొంది సుధాకర్ రావు, ఇర్పా ముత్తయ్య, చందు, వాగే జానికమ్మ, రామక్క, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# సారాయి కేసుల్లో పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం

## సెప్టెంబర్ 1న మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం




హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, మహబూబాబాద్ జిల్లా: సారాయి, బెల్లం అక్రమ రవాణాకు వినియోగిస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు సెప్టెంబర్ 1న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి. చిరంజీవి తెలిపారు.వరంగల్ డిప్యూటీ కమిషనర్ హెచ్. దత్తురాజ్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి పి. కరంచంద్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఉదయం 11 గంటలకు డీపీఈఓ-మహబూబాబాద్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.వేలంలో పాల్గొనే వారు సంబంధిత వాహనానికి నిర్ణయించిన కనీస ధరలో 50 శాతం మొత్తాన్ని ముందస్తు డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే ముందు ఎక్సైజ్ స్టేషన్‌లో ఉన్న వాహనాలను స్వయంగా పరిశీలించుకోవచ్చని సూచించారు.వేలంలో వాహనం దక్కిన అనంతరం దానిని తీసుకోవడానికి నిరాకరిస్తే డిపాజిట్ మొత్తాన్ని జప్తు చేస్తామని తెలిపారు. వాహనం దక్కని వారికి డిపాజిట్ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని స్పష్టం చేశారు.వేలంలో పాల్గొనే వారు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు ప్రతిని తప్పనిసరిగా సమర్పించాలని, సెప్టెంబర్ 1 ఉదయం 10 గంటల వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామని చిరంజీవి తెలిపారు. వేలంలో వాహనం దక్కిన వారు అదే రోజు మొత్తం మొత్తాన్ని జీఎస్టీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.నిబంధనలను పాటిస్తూ ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనాలని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సూచించారు.


# ఓటర్లు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలి

**సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, నర్సింహులపేట:
ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకత కోసం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి సూచించారు.నర్సింహులపేట మండలం కౌసల్యాదేవిపల్లి గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు సంబంధిత అధికారులను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు ఓటరు జాబితాలో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోత్ రవి, వార్డు సభ్యులు కొత్త వెంకటయ్య, ఉప్పుటూరి కేతమ్మ సుబ్బారావు, బీఎల్‌వో రంగమ్మ, గ్రామస్తులు తాడూరి నాగేంద్రచారి, కట్కూరి మోహన్ రెడ్డి, గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పద్మబ్రహ్మనుల ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి హోమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**
స్వస్తిశ్రీ పరాభావ నామ సంవత్సర శ్రావణ మాస పౌర్ణమి ముందు రోజు గురువారం పద్మబ్రహ్మనులు శ్రీ చెడిదీపు కృష్ణ, శ్రీ పెంట సత్యనారాయణ, శ్రీ రేగొండ పాండురంగం, శ్రీ సాంబారపు కృష్ణ, ఆధ్వర్యంలో నిర్వహించు ప్రతి మాస పౌర్ణమి హోమం యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం బేగంపేట గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో పద్మ బ్రాహ్మనులు ఆలయ అర్చకులు శ్రీ చెడిదీపు కృష్ణ ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి సహిత గాయత్రి మార్కండేయ హవన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ముందుగా కలశ ఆరాధన శ్రీ మహాగణపతి పూజ నిర్వహించుకొని తదనంతరం శ్రీ వేణుగోపాల స్వామి వారికి షోడశ ఉపచార అష్టోత్తర శత నాలతో పూజ నిర్వహించటం జరిగింది.. తదనంతరం శ్రీ మహాగణపతి గాయత్రి మార్కండేయ, హోమం నిర్వహించటం జరిగింది అందులో బాగంగా మృత్యుంజయ, లక్ష్మి నృసింహ, రుద్ర, గాయత్రి మంత్రములతో హోమకార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కుందారపు కృష్ణ పంతులు, గ్రామస్తులు పాల్గొనటం జరిగింది.

# భూ రీ-సర్వే పనులు పారదర్శకంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



హైదరాబాద్ పల్స్, ఆగస్టు 27, నారాయణఖేడ్:
భూ రీ-సర్వే పనులను ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, పారదర్శకంగా, నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం గట్ లింగంపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను గురువారం సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న భూముల కొలతలు, హద్దుల నిర్ధారణ, భూ వివరాల నమోదు తదితర ప్రక్రియలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీ-సర్వే ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. భూ యజమానులు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వేలో నమోదు చేసే వివరాల్లో ఖచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిప్యూటీ కలెక్టర్ ప్రతిభ, శేఖర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ, మానూర్ తహసీల్దార్ విష్ణుసాగర్, ఏఎస్ఐ శంకర్ రెడ్డి, సర్వేయర్ సుమలత, జూనియర్ అసిస్టెంట్ ఖాజా మొయినుద్దీన్, ఉపసర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ బంధం పదిలంగా ఉండాలంటే.. హెల్మెట్ తప్పనిసరి: సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్

**ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలి: సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, సంగారెడ్డి, ఆగస్టు 27:**
రాఖీ పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదర-సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. రద్దీ ప్రాంతాలు, మార్కెట్లు, బస్టాండ్లు, మహిళలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో షీ బృందాలు నిరంతరం నిఘా కొనసాగిస్తాయని చెప్పారు. మహిళలు, బాలికలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినా వెంటనే జిల్లా షీ బృందం 8712656772 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.రాఖీ పౌర్ణమి వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలని తెలిపారు."చెల్లి కట్టే రాఖీ నీకు రక్షణ బంధం.. నువ్వు ధరించే హెల్మెట్ నీ ప్రాణానికి రక్షణ కవచం. రాఖీ కట్టే చెల్లి కోసం మాత్రమే కాదు.. నీ కుటుంబం కోసం కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి" అని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# గ్రామ సభలో అక్రమ కట్టడాల గురించి నిలదీసిన వార్డు మెంబర్స్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, జహీరాబాద్:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని కొత్తూరు (బి) గ్రామంలో గురువారం రోజు నిర్వహించిన గ్రామ సభలో వార్డు సభ్యులు అయినటువంటి మహమ్మద్ అహ్మద్, ఎస్. అజయ్, గౌని శివకుమార్ లు తమ దృష్టికి వచ్చిన ఒక సమస్యను లేవనెత్తారు. గ్రామంలో ఎటువంటి అక్రమ నిర్మాణాలు భవిష్యత్తులో జరగకూడదని, ఒకవేళ గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా ఎవరైనా సరే ఇప్పటి నుంచి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే వారిపై గ్రామ పంచాయతీ తరపున లేదా పై అధికారుల సమక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు జరిగిన గ్రామసభలో ప్రత్యేక అధికారిణి (డి.ఎల్.పి.ఓ), గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్స్, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



## తెలంగాణ తల్లి చౌరస్తాలో ఐమాక్స్ లైట్లు

# ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద తుర్కపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఐమాక్స్ లైట్లను స్వయంగా ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తుర్కపల్లి మండల కేంద్రాన్ని మరింత సుందరంగా, ఆధునిక వసతులతో తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయమన్నారు. తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లతో రాత్రివేళల్లో చౌరస్తా మరింత ఆకర్షణీయంగా కనిపించడంతో పాటు ప్రజలకు మెరుగైన వెలుతురు అందుబాటులోకి వస్తుందన్నారు.ప్రధాన కూడళ్లు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో మెరుగైన లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయడం వల్ల రాత్రివేళల్లో ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని, భద్రతకు కూడా దోహదపడుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.తుర్కపల్లి మండల కేంద్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.